వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదే

ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, డి.ఎస్.పి.ఎ రాములు...

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి8: వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మెటుపల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ అన్నారు. బుధవారం మెటుపల్లి డివిజన్ కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెటుపల్లి డివిజన్ శాఖ కార్యాలయం ను కళానగర్ లో ఆర్డీవో,డి.ఎస్పీ లు ప్రారంభించారు. అనంతరం స్థానిక స్వర్ణకార సంఘ సమావేశ మందిరంలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ మెటుపల్లి డివిజన్ శాఖ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వయో వృద్ధుల సంక్షేమ,రక్షణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు.

అసోసియేషన్ ముద్రించిన 2025 క్యాలెండర్లను ఆర్డీవో,డి.ఎస్పీ లు ఆవిష్కరించారు. సీనియర్ సిటీజేన్స్ గుర్తింపు కార్డులను ఆర్డీవో,డి.ఎస్పీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మెటుపల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్,డి.ఎస్.పి.రాములు, సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ..... వయో వృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని,వారిని నిరాదరిస్తున్న,వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు.

వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్షతోపాటు జరిమానా విధించే వీలుందన్నారు. మెటుపల్లి డి.ఎస్పీ రాములు మాట్లాడుతూ..... వయో వృద్ధులు సమాజ మార్గదర్శకులని,దేశ సంపద అని అన్నారు.

పోలీసు శాఖ తరపున సీనియర్ సిటీజేన్స్ కు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.

సీనియర్ సిటీనేజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ఏకైక సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ తమదేనన్నారు. తమ అస్సోసియేషన్ ప్రజా ప్రతినిధులు జిల్లాలో వయోవృద్ధుల సంరక్షణ చట్టం అమలులో ప్రభుత్వంకు సహకరిస్తూ తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు,కూతుర్లు,కోడళ్లకు కౌన్సెలింగ్ లు చేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఆదర్శ ప్రజా ఆర్డీవో గా మెటుపల్లి ఆర్డీవో కొద్ది కాలానికే పేరు తెచ్చికున్నారని, వయోధికుల కేసుల పరిష్కారంలో నెంబర్ వన్ గా నిలిచారని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణ లో డి.ఎస్పీ రాములు సేవలు ఆదర్శనీయమన్నారు.

ఇటీవల వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 లో సవరణలకు తమ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహ రావు అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులకు మరింత భరోసా కల్పించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. మెటుపల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ. మెటుపల్లి డివిజన్ లో నిరాదరణకు గురయ్యే వయోధికులు తమ అసోసియేషన్ ను సంప్రదిస్తే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా సీనియర్ సిటీజేన్స్ ప్రధాన కార్యదర్శి గొరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్, మెటుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సొడాల కమలాకర్,కోశాధికారి వెల్ముల ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షుడు ఎం.స్వామి,సీనియర్ సిటీజేన్స్ కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి,వడ్రంగి సంఘం అధ్యక్షుడు పి.చంద్రయ్య,మెటుపల్లి ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మానికొండ పేరిట రాష్ట్ర ప్రభుత్వం అవార్డు ఏర్పాటు చేయాలి

విజయవాడ, వాయిస్ టుడే జనవరి 8: భారతీయ జర్నలిజం ఉద్యమ పితామహుడు, జర్నలిజం ధృవతార మానికొండ చలపతిరావు పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఓ అవార్డు ను, నూతన రాజధాని అమరావతి లో స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు విజ్ఞప్తి చేశారు. సీనియర్ జర్నలిస్ట్ ఆకుల అమరయ్య రాసిన 'భారతీయ జర్నలిజం ధ్రువతార మానికొండ చలపతిరావు' పుస్తక ఆవిష్కరణ సభ బుధవారం విజయవాడ బుక్ ఫెస్టివల్ లోని చెరుకూరి రామోజీరావు వేదికపై ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ కే శరచ్చంద్ర జ్యోతి శ్రీ అధ్యక్షత వహించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ, ది టైమ్స్ ఆఫ్ ఇండియా లీగల్ ఎడిటర్ ఎం.సాగర్ కుమార్ తదితరులతో కలిసి కె రామకృష్ణ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... తెలుగువాడు, నేషనల్ హెరాల్డ్ పత్రికకు మూడు దశాబ్దాలపైగా సంపాదకుడిగా పనిచేసిన ఘనమైన వ్యక్తి మానికొండ చలపతిరావు అని కొనియాడారు. తెలుగింట పుట్టి ఇంగ్లీషు లో రాణించిన మానికొండ చలపతిరావు జర్నలిజం విలువలకు మారుపేరని కొనియాడారు. అటువంటి మహనీయుని పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఒక స్మారక చిహ్నం ఉండేలా చూడడం నిజమైన నివాళి అవుతుందని వక్తలు అన్నారు. శ్రీకాకుళం జిల్లా అంబకండి నుంచి తన ప్రస్థానం ప్రారంభించిన మానికొండ ఢిల్లీలో ముగించారని, ఆంగ్ల జర్నలిజం లో ఆయనకు ఆయనే సాటిఅని చెప్పారు. మానికొండ జీవిత విశేషాలతో వచ్చిన ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని సూచించారు. పద్మభూషణ్ అవార్డు లాంటి అత్యంత పురస్కారాలను సైతం ఆయన తిరస్కరించారని, అటువంటి నిస్వార్థపరుడైన జర్నలిస్ట్ కావడం వల్లనే జర్నలిస్టులకు వేతన భద్రత, వేజ్ బోర్డు లాంటి హక్కులు దక్కాయని వక్తలు గుర్తు చేశారు. కార్యక్రమంలో టైమ్స్ ఆఫ్ ఇండియా లీగల్ ఎడిటర్ ఏం సాగర్ కుమార్, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ వెంకట్రావు, సహకార భూమి సంపాదకుడు షేక్ అక్బర్ పాషా, అమరావతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ సతీష్, అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పి. ఆనందం, ఏరువాక సంపాదకులు గారా రాఘవరావు, మిరియాల వెంకట్రావు ఫౌండేషన్ ట్రస్టీ పోతుల హరికృష్ణ, బుక్ ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి మనోహర్ నాయుడు తదితరులు ప్రసంగించారు.

సమాజానికి ఉపాధ్యాయులే మార్గనిర్దేశకులు

కొత్తగూడెం ఎం.ఎల్.ఏ కూనంనేని

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 8: బుధవారం కొత్త గూడెం నియోజకవర్గం ఎం.ఎల్.ఏ. కూనంనేని సాంబశివరావు క్యాంప్ ఆఫీస్ లో స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్ టి యు టి ఎస్)క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం లో సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎం.ఎల్.ఏ కునంనేని. సాంబశివరావు మాట్లాడుతూ నేటి బాలురే రేపటి నవభారత జాతి నిర్మాతలు వీరిని తయారుచేయడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని, ఉపాధ్యాయులు సమాజానికి మార్గ నిర్దేశకులుగా ఉంటారనీ, సమసమాజా స్థాపనకు వారి కృషి అమోఘం. తాము పొందిన విజ్ఞానం ను ముందు తరాలకు అందిస్తారని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు సముచిత గౌరవం స్థానం ఇచ్చినప్పుడే ఆ సమాజం సుఖ సంతోషాలతో వర్ధిల్లు తుందని అన్నారు.ఎస్.టి.యు (రాష్ట్రీయ ఉపాధ్యాయ సంఘం) స్వాతంత్ర్యం రాకముందే ఏర్పడిన మొట్టమొదటి ఉపాధ్యాయ సంఘం. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సాధనలో అనేక దశాబ్దాలుగా ఎనలేని పోరాటం సాగిస్తుందని, అందు చేతనే నేడు ఉపాధ్యాయులకు అనేక సౌకర్యాలు కల్పించిన సంఘం ఎస్.టి.యు అని వారు అన్నారు. అనంతరం ఎన్నో సంవత్సరాల నుండి కొత్తగూడెం ప్రజల చిరకాల కోరికైనా కొత్తగూడెం కార్పొరేషన్ను ఏర్పాటు చేసినందుకు ఎం.ఎల్.ఏ ని ఎస్.టి.యు భద్రాద్రి జిల్లా కమిటీ ప్రత్యేకంగా సన్మానించడమైనది. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబిర్ పాష, జిల్లా అధ్యక్షులు బట్టు.చందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. లాల్ మహమ్మద్, జిల్లా గౌరవ సలహాదారు కె.సుధాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు: ఎం.జ్యోతిరాణి, ఏ.మోహన్, అదనపు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, జిల్లా ఆర్థిక కార్యదర్శి బి.సుబ్బారావు తదితరులు హాజరయ్యారు.

సూపర్ బజార్ కొరకు సమీక్ష నిర్వహించిన కొత్తగూడెం ఏరియా జిఎం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 8: బుధవారం న కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు రుద్రంపూర్ గౌతంపూర్ పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్న ఉద్యోగుల సౌకర్యార్థం ఈ రెండు ఏరియాలను సింగరేణి సూపర్ బజార్ నిర్మించడానికి కావలసిన వసతులను కేటాయించడానికి అనువైన నివాస గృహములను (క్వాటర్) కొరకు సంబంధిత అధికారులతో సమీక్ష చేసి రుద్రంపూర్ గౌతంపూర్ ఏరియాల నందు పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగస్తుల అవసరం నిమిత్తం ఈ రెండు ఏరియాల నందు సూపర్ బజార్ ను త్వరితగతిన నిర్మించి ఉద్యోగులకు అందించాలని సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది.

నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నందుకు వందనం

ఎమ్మార్పీఎస్ పోలవరం నియోజకవర్గం పరిశీలకులు విస్సంపల్లి సిద్దు మాదిగ..

పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యేని అభినందించిన సిద్దు మాదిగ ..

పోలవరం, జనవరి 8 (వాయిస్ టుడే ప్రతినిధి) ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ%శీ% అభివృద్ధికి అద్భుతంగా కృషి చేస్తున్న పోలవరం శాసనసభ్యులు సిరి బాలరాజును ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి పోలవరం నియోజకవర్గ పరిశీలకులు, మరియు రాష్ట్ర నాయకులు విస్సంపల్లి సిద్దు మాదిగ అభినందించారు. శాసనసభ్యుల పుట్టినరోజు సందర్భంగా జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు లో పోలవరం శాసనసభ్యులు సిరి బాలరాజు ని బుధవారం కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ , మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నేత విస్సంపల్లి సిద్దు మాదిగ మరియు బీసీ నాయకులు త్రిమూర్తులు,ఆర్యవైశ్య నాయకులు కొండా ప్రకాష్ వైశ్య,బొడ్డపాటి పండు తదితరులు మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యంత పెద్ద నియోజకవర్గం అయిన పోలవరం నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. దీనికి ఎమ్మెల్యే బాలరాజు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. యంగ్ అండ్

డైనమిక్ శాసనసభ్యులు బాలరాజు నాయకత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశీస్సులతో పోలవరం నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి వైపు దూసుకెళ్తుందని సిద్దు మాదిగ తెలిపారు. ఒకపక్క అన్నదాతలకు అన్నం పెట్టే పోలవరం ప్రాజెక్టు తోపాటు పోలవరం ప్రాజెక్టులో నిర్వాసితులైన గిరిజనుల కోసం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు విడుదల చేయించే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో సంప్రదింపులు జరిపి, గిరిజనులకు ఎన్నో విధాలుగా వారి అభివృద్ధికి, భద్రతకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా పోలవరం శాసనసభ్యులు బాలరాజు కి, ఎంఆర్పీఎస్, ఎం ఎస్ పి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు విద్యా పరంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏజెన్సీలో వినూత్న పథకాలు ప్రవేశపెట్టి గిరిజన విద్యార్థులను ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తున్నారని సిద్దు మాదిగ కొనియాడారు. అదేవిధంగా నేడు విశాఖపట్నం విచ్చేస్తున్న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు శంకుస్థాపన చేసి అమలు చేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించాల్సిందిగా ప్రధాని కోరాలని సిద్దు మాదిగ విజ్ఞప్తి చేశారు. ఐదు సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకులాల పేదలకు విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయపరంగా ఏ లోటు రాకుండా పాలన చేయాలని సిద్దు మాదిగ ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ తరపున విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పోలవరం శాసనసభ్యులు బాలరాజుకు మంద కృష్ణ మాదిగ తరుపున కూడా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బొడ్డపాడు పండు మాదిగ, కొండా ప్రకాష్ వైశ్య,త్రిమూర్తుల తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్ హోం తనిఖీ

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 8, కామారెడ్డి: పట్టణంలోని బాలసదనం, భవానీపేటలో ఉన్న ఇండియన్ జిప్సి ట్రస్ట్ చిల్డ్రన్ హోంను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి బుధవారం తనిఖీ చేశారు. పిల్లలకు అందుతున్న సౌకర్యాలు, చదువులపై ఆరాతీశారు. అవసరాలతో పాటు చదువుపై శ్రద్ధ పెట్టాలని, బాగా చదువుకోవాలని పిల్లలకు సూచించారు. అనంతరం వంట గది, స్టోర్ రూం తనిఖీ చేశారు.

భద్రాద్రి గోదావరిలో నేడే తెప్పోత్సవం

రేపు ఉత్తరద్వార దర్శనం

భద్రాచలం, జనవరి 08 (వాయిస్ టు డే) శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో ప్రథమ ప్రధాన ఘట్టమైన తెప్పోత్సవం గురువారం భద్రాద్రి గోదావరి లో అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవంలో శ్రీస్వామి వారు సీతా, లక్ష్మణ సమేతుడై గౌతమీ నదిలో ప్రత్యేకంగా అలంకరించిన తెప్ప(హంసవా హనం)పై ఆశీనులు అయ్యి సూర్యస్తమం వేళ భక్తుల జన సందోహం నడుమ మూడు సార్లు విహరించనున్నారు. ఈ నేపథ్యంలో తెప్పను విద్యుత్ దీపాలతో ఆకర ణీయంగా అలంకరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఆదివారం రెవెన్యూ, పోలీసు, ఎండోమెంట్, ఇరిగేషన్ శాఖల అధికారులు ట్రయల్ రన్ సైతం నిర్వహించారు. ట్రయల్ రన్ విజయవంతం అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

భద్రాచలం దేవస్థానం ఆధ్వరనంయలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో ప్రధాన ఘట్టాలైన తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనంలకు అధిక

ఏర్పాట్లను పూర్తి చేసిన అధికార యంత్రాంగం

భద్రాచలం దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో ప్రధాన ఘట్టాలైన తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనంలకు అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. దేవాదాయ శాఖ, గ్రామపంచాయతీ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బ దీగా చేపడుతున్నారు. తెప్పోత్సవం నాడు భక్తులందరూ దర్శించుకునేలా సెక్టార్ క్యూలైన్, ఉత్తరద్వార దర్శనానికి టిక్కెట్లు, ఉచిత దర్శనంలకు సంబంధించిన సెక్టార్ ఏర్పాటు పనులను చేపట్టారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్, క్లోరినేషన్ పనులను ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నారు. పుష్కరఘాట్లను శుభ్రం చేసి తాత్కాలిక డ్రస్సింగ్ రూంలు, తాత్కాలిక మరుగుదొడ్లను నిర్మించారు. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో గోదావరి నదీ తీరం వద్ద భక్తులు పుణ్యస్నానం ఆచరించే సమయంలో ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా హెచ్చరిక బోర్డులను, వలలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా గజ ఈతగాళ్ళను కూడా సిద్ధంగా ఉంచారు. ఈ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ పర్యవేక్షిస్తున్నారు.ం

విజేతలకు బహుమతులు అందించిన ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు శారదన్ మహారాజ్

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జనవరి 8: నవాబుపేట మండలం, కొల్లూరు గ్రామంలో గత రెండు రోజులు నుండి పూలే అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ లో ఓపెన్ టు ఆల్ విభాగంలో కర్ణాటక,ఖమ్మం జట్ల మధ్యలో మంగళవారం రాత్రి ఒంటిగంట వరకు జరిగిందని ఆర్గనైజర్స్ విస్లావత్ చందర్ నాయక్, మహమ్మద్ ఖాజామైనోద్దీన్ లు తెలిపారు. రూరల్ విభాగంలో చిన్న రేవల్లి షాద్ నగర్ జట్ల మధ్య పోటీ జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్ పాల్గొని ఆయన మాట్లాడుతూ కొల్లూరు గ్రామం లో పూలే అంబేద్కర్ పేరున వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారంటే ఈ గ్రామంలో గొప్ప మహానుభావులైన పూలే అంబేద్కర్ సిద్ధాంతం పై, స్ఫూర్తిగా తీసుకొని పనిచేసే నాయకులు ఉన్నారని అన్నారు.దేశంలో బహుజనల బిడ్డలను క్రీడల పట్ల గుర్తించకపోవడం వల్ల క్రీడల్లో భారతదేశం ఎంతో వెనుకబడి ఉందని అన్నారు.బహుజన బిడ్డలను క్రీడల పట్ల గుర్తింపు ఇస్తే ప్రపంచంలోనే గుర్తింపు పొందే క్రీడాకారులు ఉంటారని అన్నారు. క్రీడాకారులను కుల,మత,రాజకీయల భేదాలు లేకుండా చదువుతోపాటు క్రీడల ప్రోత్సహించాలని అన్నారు. పూలే అంబేద్కర్ పేరున నిర్వహించే వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన నిర్వాహకులకు అభినందనలు తెలుపుతున్నాను. జీవితంలో విశారదన్ మహరాజ్ , ప్రైజ్ మనీ అందజేశారు. రెండు రోజులపాటు నిర్వహించిన టోర్నమెంట్లో రూరల్ విభాగంలో 28 జట్లు ఓపెన్ టు ఆల్ భాగంలో 18 జట్లు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఓపెన్ టు ఆల్ విభాగంలో మొదటి బహుమతి కర్ణాటక జట్టుకు 30 వేల నగదు తో పాటు ట్రోఫీని, రెండో బహుమతి ఖమ్మం జట్టుకు 15వేల రూపాయలతో పాటు ట్రోఫీని, మూడవ బహుమతి హైదరాబాద్ జట్టుకు పదివేల రూపాయలతో పాటు ట్రోఫీని, రూరల్ విభాగంలో గెలుపొందిన షాద్ నగర్ జట్టుకు పదివేల రూపాయలతో పాటు ట్రోఫీని, రెండవ బహుమతి చిన్న రేవల్లి జట్టుకు 5వేల రూపాయలతో పాటు ట్రోఫీని అందించడం జరిగిందని నిర్వాహకులు విస్లావత్ చందర్ నాయక్,మహమ్మద్ ఖాజామైనోద్దీన్ తెలిపారు.